# సాహితీ స్రవంతి

జూలై-సెప్టెంబర్, 2010 సి.పి. బ్రౌన్ అకాడమి రూ॥ 20



ఈ సంచికలో...


- అన్నమయ్య కీర్తనలలోని ... జి. శ్రీనివాస్‌రెడ్డి, రవికృష్ణ
- భారతీయ రాశిచక్ర పురాతనత్వం ... సర్ విలియం జోన్స్
- తిరుపతి వేంకటకవుల ... డా॥ రాపాక ఏకంబరాచార్యులు
- కొత్త తెలుగు ఉద్యమంలో ... ఆచార్య ఎస్.ఎస్. ప్రభాకరరావు
- 'నాగబు' ... డా॥ ఈమని శివనాగిరెడ్డి, కె జితేంద్రబాబు
- మా మేస్టారు:భమిడిపాటి ... డా॥ పోరంకి దక్షిణామూర్తి

# సి.పి. బ్రౌన్ అకాడమి

తెలుగుభాష మరియు సంస్కృతీ వికాసాన్ని ప్రోత్సహించాలనే సంకల్పంతో సి.పి. బ్రౌన్ అకాడమి అనే ప్రజాహిత సంస్థ స్థాపించబడింది. అకాడమి ముఖ్య కార్యక్రమాలు :

- తెలుగు వారి పిల్లలకు తమ భాషా, సాహిత్య, సాంస్కృతిక వారసత్వ వైభవాన్ని తెలియజెప్పి, వారు తెలుగు భాషాజ్ఞానం పెంచుకొనేందుకు సులభమయిన సరళమయిన బోధనా ప్రణాళికలు ఏర్పరచడం.
- తెలుగులో మంచి సాహిత్యాన్ని అందించగల రచయితలను ప్రోత్సహించటం; మంచి పుస్తకాలను ప్రచురించడం.
- తెలుగు భాషలో ఉన్న పుస్తకాలను, పత్రికలనూ, పరిశోధన గ్రంథాలనూ సేకరించి 'డిజిటైజ్' చేయటం.
- తెలుగు భాషను వాడుకలో ఉన్న పరభాషా పదాలతో సుసంపన్నం చేసే 'కొత్త తెలుగు' ఉద్యమాన్ని ప్రారంభించి, ప్రోత్సహించడం.
- 'సాహితీ స్రవంతి' అనే త్రైమాసిక సాహిత్య పత్రికను ప్రచురించడం.
- తెలుగు సాహిత్యం లేక భాషకు తమ జీవిత కాలంలో ఎనలేని సేవ చేసిన ప్రముఖులని "తెలుగు భారతి పురస్కారం" (రెండున్నర లక్షల రూపాయల నగదు బహుమతి, బంగారు పతకం మరియు సన్మాన పత్రం) తో సత్కరించడం.

అకాడమి ఆశయ సాధనలో సహకరించేందుకు, ప్రముఖ సాహితీవేత్తలు సభ్యులుగా ఒక సలహా మండలి కూడా ఏర్పరచటమయినది.

C.P. Brown
ACADEMY

53, నాగార్జున హిల్స్, పంజగుట్ట,
హైదరాబాద్ - 500 082. ఫోన్ : 040-23423188
**email :** info@cpbrownacademy.org **website :**www. cpbrownacademy.org

# సాహితీ స్రవంతి

సాహిత్య పత్రిక

సంపుటి : 2 సంచిక : 3

జూలై - సెప్టెంబర్, 2010

గౌరవసంపాదకులు

శ్రీరమణ



## సలహా మండలి

ఆచార్య చేకూరి రామారావు

ఆచార్య కోవెల సంపత్కుమారాచార్య

డా॥ అక్కిరాజు రమాపతిరావు

ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి

శ్రీమతి అబ్బూరి ఛాయాదేవి

ఆచార్య జొన్నలగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

శ్రీ మల్లాది హనుమంతరావు



## చందా

- ❖ విడి ప్రతి :రూ. 20 / US $ 6
- ❖ సంవత్సర చందా (కొరియర్ చార్జీలతో) 1 సం॥ :రూ. 120 / US $ 20
  2 సం॥ :రూ. 230 / US $ 38
  3 సం॥ :రూ. 330 / US $ 55

చందా చెక్/డిడి ద్వారా పంపవచ్చు. చిరునామా:
సి.పి. బ్రౌన్ అకాడమి, 53, నాగార్జున హిల్స్, పంజగుట్ట, హైదరాబాద్ - 500 082.
ఫోన్ : 040-23423188

Edited, Printed and Published by
H. Sitaram on behalf of
C.P. Brown Academy,
53, Nagarjuna Hills, Punjagutta,
Hyderabad-500 082, India.
Printed at ICIT Software Centre Private Ltd.
Plot No. 165 & 166(P), Phase-V, IDA,
Jeedimetla, Hyderabad - 500055, India.


## పత్రం పుష్పం

కొన్నాళ్లుగా, కొన్నేళ్ళుగా ఎక్కడ చూసినా ఒకే మాట – "తెలుగు, మన తెలుగు, మాతృభాష తెలుగు ఎక్కడా వినిపించడంలేదు. తెలుగు చదవనూ రాయనూ రాకుండానే రెండోతరం జనజీవన స్రవంతిలోకి వచ్చేసింది. ఇలాగే ఉపేక్షించి, ఊరుకుంటే తెలుగు మృత భాష అయిపోతుంది" అని...తమిళ, కన్నడ ఇతర లోకల్ లాంగ్వేజిల గురించి కూడా ఇలాంటి వ్యాఖ్యలే వినిపిస్తున్నాయి. మాతృభాషలు మృతభాషల అంచుల్లో ఎందుకు ఉన్నాయో అందరికీ తెలుసు. బహుకృత వేషాలన్నీ పొట్టనింపుకోడానికే. ఈ సత్యాన్ని ధైర్యంగా అందరం అంగీకరించాలి.

పిట్స్‌మన్ రూపొందించిన షార్ట్‌హాండ్ అందరూ ఎందుకు నేర్చుకోలేదు? ఆనాడు టైపు చేయడం విద్యావంతులంతా ఎందుకు నేర్వలేదు? అవసరం లేకపోతే చివరికి సైకిల్ తొక్కడం కూడా మనకి వద్దనుకుంటాం. దొరల పాలనలో అందరి నెత్తినా ఇంగ్లీషు రుద్దేస్తున్నారని అలజడి చేశారు. మెకాలే చదువులన్నారు. చాకిరీ చేయించుకోడానికి ముఖ్యంగా గుమస్తా గిరికి అనువైన సిలబస్‌ని ప్రవేశపెట్టారని గతంగురించి అనుకుంటూ ఉంటారు. ఆ మాటకొస్తే బ్రిటిష్‌వాళ్లు కూడా తెలుగు నేర్చుకున్నారు. గ్రామస్థాయిలో "లోకల్" అని ఒక చిరుద్యోగి ఉండేవాడు. అతను కంపెనీకి నమ్మినబంటు. వాళ్లు అధికంగా తెల్లతోలువారే ఉండేవారు. ఆ లోకల్స్ కోసం మొట్టమొదటగా కేవలం పదహారు పేజీలతో తయారుచేసిన పుస్తకమే బాలశిక్ష. అదే క్రమక్రమంగా పెరిగి సూక్ష్మవివరాలు పెంచుకుంటూ స్థూలమైంది.

న్యూస్‌పేపర్స్‌లో, టివి ఛానెల్స్‌లో వస్తున్న భాషని సంకర తెలుగు అంటున్నారు. అంకుల్, ఆంటీ సంస్కృతిని ప్రతివారూ గేలి చేస్తున్నారు. ఆటో అంకుల్, వెజిటబుల్ అంకుల్, చెత్తంకుల్ లాంటి పిల్లల మాటల్ని ఎగతాళి చేస్తున్నాం. గ్రాంథికం నుంచి వ్యవహారికానికి రావడం ఒక దశ. నిజానికి తెలుగు భాషకది మహర్దశ. ఇప్పుడు మళ్లీ కొత్త జనరేషన్లు దిగాయి. దేశాలు దగ్గరైనాయి. టెక్నాలజీ ఉపయోగంలోకి వచ్చి, సామాన్యుడి చేతికి అందింది. పూర్వంలా ఏ గూటి చిలక ఆ గూటి పలుకు పలికే స్థితి ఇప్పుడు లేదు. చిలకలు గూళ్లు మారుతున్నాయి. వందలాది ఉపగ్రహాలు రాత్రింపగళ్లు దేశాలమధ్య వారధులై, మనిషికి వెట్టిచాకిరీ చేస్తున్నాయి. ఫ్రెంచ్, లాటిన్, జాపనీస్ భాషలు వస్తే నెలకి అరవైవేలు జీతం ఇస్తామంటారు అంతర్జాతీయ బాంకింగ్ సౌకర్యం కల్పించేవారు. అప్పుడు మనం మన పిల్లలకి ఆ భాషలు నేర్పించాలని తహతహలాడతాం. త్రాచుపాముల్ని పట్టుకోవడం, వాటిని ఆడించడం తెలిస్తే- అమెరికాలో మంచి డిమాండ్ ఉందని కచ్చితంగా తెలిస్తే పిల్లల్ని స్నేక్స్ అండ్ స్నేక్‌సైకాలజీ కోర్సుంటే తక్షణం చేర్పించేస్తాం.

వృత్తి విద్యలు ఎందుకుపోయాయి? ప్రతివృత్తి ఒక భాష అనే సత్యాన్ని మనం మరువకూడదు. కేవలం మాట్లాడేదే భాషకాదు. కుండ చేయడం ఒక వృత్తిపరమైన భాష. దానికి వ్యాకరణం ఉంటుంది, లిపి ఉంటుంది, దస్తూరిప్రాముఖ్యత ఉంటుంది, పింగాణి, ప్లాస్టిక్ లాంటివి వచ్చి మట్టికుండని దెబ్బతీశాయి. అలా ఎన్నో భాషలు కనుమరుగైనాయి. భాష అనేది భావ వ్యక్తీరణకేనని గుర్తు చేసుకోవాలి. పాండితి ప్రకర్ష జోలికి పోకుండా, నవతరం హాయిగా మాట్లాడే అవకాశం యిద్దాం. అప్పుడు తెలుగు కొత్త చిగుళ్ళు వేస్తుంది. ఒకే చేలో రెండుమూడు పంటలు కలిపి పండిస్తారు. అప్పుడు ధాన్యాలు కొంచెం కలగలుస్తాయి. కందులు మినుములు సజ్జలు రాగులు కలిస్తే పర్వాలేదు. పేలుడు సంభవించదు. కలిపి తిన్నా ఏమీ ముంచుకుపోదు. మరీ అంతగా వైద్యానికి కావాలనుకుంటే కాసిని జాగ్రత్తగా వేరు చేసుకుంటారు.

కొత్త తెలుగుకి సి.పి. బ్రౌన్ అకాడమి శ్రీకారం చుట్టింది. పరభాషా పదాలను కలిపి మాట్లాడితే పర్వానై-వడ్లగింజలో బియ్యపు గింజ!

శ్రీరమణ

# సాహితీ స్రవంతి

## వచ్చే సంచికలో ......

- రాయలమ్మ (నవపారిజాతం) ... ఎస్. మునిసుందరం
- కవిబ్రహ్మ తిక్కన ... నాగళ్ల గురుప్రసాదరావు
- పంజరం (కథాకస్తూరి) ... అమరేంద్ర

ఇంకా యితర శీర్షికలు.




C.P. Brown ACADEMY

## తరంగాలు ..............


| | |
|---|---|
| ❖ పత్రం పుష్పం | |
| ❖ లేఖాస్రవంతి | 5 |
| ❖ ఆచార్య దేవోభవ | 6 |
| ❖ అన్నమయ్య కీర్తనలలోని కలశాపురం ఎక్కడ?... జి శ్రీనివాసరెడ్డి, రవికృష్ణ | 7 |
| ❖ భారతీయ రాశిచక్ర పురాతనత్వం ... సర్ విలియం జోన్స్ | 12 |
| ❖ తిరుపతి వేంకటకవుల సమస్యాపూరణ చమత్కారము... డా॥ రాపాక ఏకాంబరాచార్యులు | 15 |
| ❖ ఆరుద్రకి నచ్చిన పద్యాలు ... సం॥ | 19 |
| ❖ కవిత్రయ భారతం-శ్రీకృష్ణుని రాజకీయ పాత్ర ఒక అధ్యయనం .... ఆచార్య కాత్యాయనీ విద్మహే, డా॥ జి. కిషన్‌ప్రసాద్ | 20 |
| ❖ ముసలితనపు అనుభవం ... చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి | 25 |
| ❖ చిలకరంగు విమానం (కథ కస్తూరి) ... తాతా కృష్ణమూర్తి | 27 |
| ❖ సహధర్మచారిణి (నవపారిజాతం) ... టి. శ్రీవల్లీ రాధిక | 33 |
| ❖ ఆచార్య కొలకలూరి ఇనాక్ గారితో 'ముఖాముఖి' ... డి. సుజాతాదేవి | 40 |
| ❖ గోపీచంద్ నవలలు-కథనశిల్పం ... ఆచార్య పర్వతనేని సుబ్బారావు | 47 |
| ❖ కొత్త తెలుగు ఉద్యమంలో మనమూ పాలుపంచుకొందాం! ... ఆచార్య ఎస్.ఎస్. ప్రభాకర రావు | 52 |
| ❖ 'నాగబు' తొలి తెలుగు పదం కాదు! ... డా॥ ఈమని శివనాగిరెడ్డి | 54 |
| ❖ జాతీయోద్యమకవిత్వం-ప్రారంభదశ ... డా॥ మద్దాళి సుబ్బారెడ్డి | 56 |
| ❖ మా మేస్టారు : భమిడిపాటి కామేశ్వరరావుగారు ... డా॥ పోరంకి దక్షిణామూర్తి | 62 |
| ❖ చెల్లీ (అలనాటి కవిత) ... తుమ్మల వెంకట్రామయ్య | 67 |
| ❖ స్థిత ప్రజ్ఞత వైపుకు (కొత్త కవిత) ... మహమ్మద్ ఖాన్ | 68 |
| ❖ విశ్వనాథ సంగీత సాధన... జి.కృష్ణ | 69 |
| ❖ సమీక్షా స్రవంతి | 71 |
| ❖ పుంభావ సరస్వతికి సరిజోతలు ... కొంపెల్ల వెంకట్రావు | 74 |
| ❖ పద్య స్రవంతి | 75 |


'సాహితీ స్రవంతి'లో ప్రచురించిన రచనలు ఆయా రచయితల అభిప్రాయాలు మాత్రమే. సి.పి. బ్రౌన్ అకాడమి వాటితో ఏకీభవించనవసరం లేదు.

సాహితీ స్రవంతి
సి.పి. బ్రౌన్ అకాడమి,
53, నాగార్జున హిల్స్, పంజగుట్ట,
హైదరాబాద్ - 500 082. (ఇండియా)